1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 20. 2024 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్లు ఆన్‌లైన్‌లోనే నమోదు

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలోని కోర్ర తండా గ్రామప ంచాయతీలో బదిలీ తాండలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాబి తా విడుదల చేశారు. పేర్ల ఆధారంగా ఆన లైన్‌లోనే నమో దు చేస్తున్న స్పెషల్ ఆఫీ సర్ హరి సింగ్, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ ఇంటింటికీ తిరిగి నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో కోర్ర తార్య, మహేందర్ గౌడ్, నరసింహ, సురేష్, హేమ్లాల్, శ్రీను, సుమన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నవాబ్ పేట విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని నవాబ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఎంపీడీవో జయరాం నాయక్ ,పీడీ నాగరాజుఅన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ టోర్నీలో భాగంగా జరిగిన బాలుర ఖో ఖో పోటీలో మొదటి బహుమతి సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు నాయకులు ఆ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను మరింత ఉన్నత స్థాయిలో మెరుగు పర్చుకోవాలని సూచించారు.



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు : ఎంపీడీవో

నవ తెలంగాణ- మిడ్జిల్



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచే స్తున్నారని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. గురువారం మండ లంలోని వాడ యాల గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా అధికారుల ఆదేశాల మేరకే మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాపాలనలో దరఖాస్తు చసుకున్న ఇండ్లను పరిశీలిస్తున్నామని తెలిపారు. అర్హులను ఇందిరమ్మ కమిటీలు, జిల్లా అధికారులు మంజూరు చేస్తారని చెప్పారు. అర్హులను గుర్తించడానికి ఎలాంటి రాజకీయ ఒత్తిడిలో లేవని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే బాధ్యత జిల్లా అధికారుల పైన ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రవికుమార్, గ్రామస్తులు జంగయ్య, మల్లేష్, అంజి సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రణాళికలు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ ప్రాం తంలో గురువారం జెడి, ఎస్‌ఈ, డీఈ, డిఎ ంఓ, ఏఈ, మార్కెట్ సెక్రటరీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయకుమార్ ఆఫీసు సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డులోని పరిసరాలను పరిశీలించారు. సూపర్ మెగా మార్కెట్ యార్డ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొం దించడం జరుగు తుందని చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రోద్బలంతో అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే రోజులలో మన నియోజకవర్గంలో సూపర్ మెగా మార్కెట్ యాడ్ తయారు కావడానికి అవకాశం ఉందన్నారు.

లబ్ధిదారులకు ఆన్‌లైన్‌లోనే ఎంపిక

నవతెలంగాణ -నవాబ్‌పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేశామని ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి తెలిపారు. మండల పరిధిలోని కారు కొండ రుద్రారం కొండాపూర్ నవాబ్ పేట గ్రామాలలో లబ్దిదారుల స్థలాలను గురువారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేష్ గౌడ్, నాయకులు భూపాల్ రెడ్డి ,కారోబార్ లక్ష్మయ్య ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాలమూరు బిడ్డకు ఐకార్‌లో నియామకం


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) శాస్త్రవేత్తగా పాలమూరు బిడ్డ డాక్టర్ కొత్తూరు గ్రీష్మ రడ్డి నియమి తులయ్యారు. గురువారం అధికారికంగా ప్రభుత్వం ప్రకటన చేసింది . మహబూబ్ నగర్ టౌన్ టీచర్స్ కాలానికి 19వ వార్డు కు చెందిన కొత్తూరు శ్రీనివాస్ రెడ్డి , ప్రసన్న దంపతుల ప్రథమ కుమార్తే డాక్టర్ కొత్తూరు గ్రీష్మ రెడ్డి భారత వ్యవసాయ పరిశోధన మండలి నియమించడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయి అగ్రికల్చర్ రీసెర్చ్ సర్వీసెస్ పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచి ప్లాంట్ పాథాలజీ (మొక్కల వ్యాధి అధ్యన శాస్త్రం) విభాగం శాస్త్రవేత్తగా ఎంపికైనట్లు తండ్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గీష్మ రెడ్డి మొదటి నుంచి చదువులో ప్రతిభను చూపుతూ ఎంసెట్‌లో మంచి ర్యాంక్ తెచ్చుకుని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిందని తెలిపారు. తరువాత ఎంఎస్సీ మహారాష్ట్రలో పూర్తి చేసి, తదనంతరం ఐకార్ నిర్వహించిన జాతీయ స్థాయి సీనియర్ రీసెర్చ్ ఫేల్లో పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్లాంట్ పాథాలజీ పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించిందని తన తండ్రి గర్వంగా చెప్పారు. గ్రీష్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ముఖ్యంగా పంటల చీడ పీడల నివారణ కొరకు శాస్త్రియమైనా పరిశోధనలు జరిపి అన్నదాతలని ఆదుకోవడమే తన లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా తనను ఇంతకాలం ప్రోత్సహించినా తన తల్లితండ్రులకు, తన భర్త డాక్టర్ అఖిల్ రెడ్డి కి, తన సోదరి రమ్య వ్యక్తం చేశారు.

ఘనంగా మన్నే జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- నవాబ్ పేట



ఎంజేఆర్ ట్రస్ట్ చైర్మన్ మన్నే జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎంజేఆర్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందించి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మన్నే జీవన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ,ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటామని, ఆయన సూచించిన అడుగు జాడలలో నడుస్తామని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, మన్నే జీవన్ రెడ్డి భవిష్యత్ తిరుగులేని యువ నాయకునిగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం ఖాయమని ఉన్నత పదవులను పొందుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, బంగ్లా రవి ,రవిందర్ రెడ్డి ,గాండ్ల రవి, బోర్పండి శ్రీనివాస్ ,రాజ్ కుమార్ ,పురుషోత్తం, వెంకటేష్ యాదవ్ ,తులసి రాం నాయక్ ,జైపాల్ యాదవ్, శ్రీరాం, నరేష్, తరుణ్ ,రాజెందర్ ,భీమయ్య ,గోపాల్, సత్యం,ఆశన్న నర్సింహులు విజయ్ తదితరులు పాల్గొన్నారు .

విద్యుత్ వినియోగదారులు బకాయిలు చెల్లించాలి

• విద్యుత్ శాఖ ఏఈ సంతోష్

నవతెలంగాణ నవాబ్ పేట

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బకాయిలను చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కోరారు.నేడు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంబంధించిన విద్యుత్ అధికారులు తమ గ్రామాలలో వసూళ్లకు వస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ బోర్ విద్యుత్ బిల్లులు, పెండింగ్‌లో ఉన్న ఇంటి బిల్లులు తప్పనిసరిగా చెల్లించాలని కోరారు.రేషన్ కార్డు ఉండి గృహజ్యోతి జీరో బిల్లు రాని వాళ్ళు ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో నవాబుపేట ఆఫీస్ లో సరిఅయిన పత్రాలు ఇచ్చి జీరో బిల్లు పొందాలని సూచించారు.

జీతం చారెడు... పని బారెడు

• పార్ట్‌టైం పేరుతో పూర్తి స్థాయి విధులు
• ఉమ్మడి జిల్లాలో 1900లు మంది
• ఉద్యోగ బద్రత కల్పించాలని ఆందోళన
• ఇచ్చిన హామీని అమలు చేయని సీఎం



సర్వశిక్ష అభియాన్‌లో పార్ట్‌టైం ఉద్యోగులుగా నియామకమైయ్యి పూర్తి స్థాయి సిబ్బందిగా పనిచేస్తున్నారు. 10 ఏళ్లకు పైగా అరకొర వేతనాలు తీసుకుంటూ దేశ పారులుగా తీర్చిదిద్దుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతొన్నది. రాష్ట్ర వ్యాప్తంగా 19600ల మంది ఉండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1900లకు పైగా విధులు నిర్వహిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ బద్రత కల్పించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రయివేటులో కనీస వేతనాలు అమలు చేయని కంపెనీల పట్ల చర్యలు తీసుకునే పాలకులు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారికి వేతనాలు ఎందుకు పెంచడం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నేడు విద్యారంగాన్ని ఎస్ఎస్ఎలు లేకుండా నిర్వహించే పరిస్థితుల్లేవు. కేజీబీవీ, ఉన్నత పాఠశాలల్లో సైతం వీరి ప్రాముఖ్యత పెరిగి పోయింది. 10 ఏళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి ఉద్యోగ బద్రత కల్పించాలన్న రాజ్యాంగ బద్ధమైన చట్టాలను సైతం పాలకులు అమలు చేయడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న ఉన్నత న్యాయ స్థానం తీర్పు వీరికి పట్టడం లేదు. అరకొర ఇందులో పనిచేస్తున్న వారు అరకొర వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. పీఈటీలకు రూ.7800లు, సీఆర్‌టీలకు రూ.26వేలు, ఎస్ఓలకు 32,500 అక్కౌంటెంట్‌కు 7500లు, ఎఎస్ఎంకు 14 వేల 800 ఇస్తున్నారని తెలిపారు. ఉదయం 9 గంటలకు పోయి సాయంకాలం ఐదు గంటల వరకు బోదన చేసే వారికి కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదో ప్రభుత్వమే చెప్పాలి. వీరంతా డీఇఓ, పాఠశాలలు, కేజీబీవీ పరిధిలో పనిచేస్తున్నారు. మహిళ హైమావతి నల్లగొండ జిల్లా దేవరకొండ నుండి నాగర్‌కర్నూల్ జిల్లా మంతటిలో పని చేస్తున్నారు. మరో మహిళ నారాయణమ్మ 10 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వఉపాధ్యాయులకు దీటుగా వేతనాల్లేవు. ఉద్యోగ బద్రత లేదు. శాశ్విత ప్రాతిపదికన నియామకం లేక పోవడంతో వీరు బయం బయంగా వేతనాలు నిర్వహించాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఎస్ఎస్ఎ విభాగంలో పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచి బద్రత కల్పించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

మాకు ఉద్యోగ బద్రత కల్పించి వేతనాలు పెంచాలి



తెలంగాణలో అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. కోర్టు తీర్పులు, రాజ్యాంగం కల్పించిన హక్కులనే అడుగుతున్నాం తప్ప గొంతెమ్మ కోర్కెలు ఏమీ కొరడం లేదు.

నారాయణమ్మ,
ఎస్ఓ కొల్లాపూర్ నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమిస్తాం.



మేము ప్రభుత్వ పరిధి లోనే ఉన్నాం. వారికే విధులు నిర్వహిస్తున్నాం. ఉన్నతమైన సేవలు అందించే మా పట్ల ఎందుకు వివక్ష చూపు తు న్నారు. పార్ట్‌టైమ్ జాబ్‌లో ఉండి పుల్‌టైమ్ విధులు నిర్వహిస్తున్నాం. మాకు వేతనాలు పెంచేవరకు ఉద్యమిస్తాం.

స్వరూపరాణి, క్రాఫ్ట్ టీచర్ నాగర్‌కర్నూల్

ప్రభుత్వం స్పందించాలి



మేము ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా విధులు నిర్వహిస్తున్నాం. మాకు మాత్రం కనీస వేతనాలు అమలు చేయడం లేదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ఉద్యోగ బద్రత కల్పించాలి. లేనిచో పోరాటాలు ఉధృతం చేస్తాం.

సందీప్, ఉద్యోగి నాగర్‌కర్నూల్ జిల్లా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సమగ్ర శిక్షలో గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న నిరసనకు గురువారం సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించారు.

అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు నందు జిల్లా మండల స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐ ఈ ఆర్ పి లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, మెసెంజర్లు, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్, వంట మనుషులు, వాచ్మెన్లు అటెండర్లు గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మినిమం టైమ్ స్కేలును అమలు చేయాలన్నారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు కేజీబీవీ ఉద్యోగులతో సమానంగా వేతనం, 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల నోడల్ అధికారులు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరం లో గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వివిధ విభాగాలలో 12 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారిగా రెవెన్యూ డివిజనల్ అధికారిని, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక అధికారిని, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారిగా జిల్లా రవాణా అధికారిని, శిక్షణా నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారిని, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖఅధికారిని, మోడల్ కోడ్ అమలు,ఖర్చు అకౌంట్ నిర్వహణ నోడల్ అధికారిగా డీఆర్‌డీఓను,ఎన్నికల వ్యయం పర్యవేక్షణ నోడల్ అధికారిగా జిల్లా సహ కార అధికారిని, అబ్జర్వర్ల నోడల్ అధికారి గా జిల్లా పౌర సర ఫరాల అధికారిని, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా జడ్పీసిఈఓను, మీడియా కమ్యూ నికేషన్ నోడల్ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారిని, హెల్ప్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం నోడల్ అధికారిగాపౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ను, రిపోర్ట్స్,రిటర్న్స్ నోడల్‌అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని నియమించినట్లు తెలిపారు.నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా పనుల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థసారథి పాల్గొన్నారు.

అమిత్‌షాకు పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి



మహబూబ్‌నగర్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ...



దళిత సంఘాల ఆధ్వర్యంలో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అతని పై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఏం మాణిక్ రాజు అన్నారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురు వారం మహబూబ్‌నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ చౌరస్తాలో మూతికి నల్ల బట్టలు ధరించి నిరసన తెలిపారు.కార్యక్రమంలో ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అమిత్ షా ఖబడ్దార్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.డిసెంబర్ 20,21నఅన్ని సామా జిక ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ భరత్,సురేష్ పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -మహబూబ్ నగర్

మంగళవారం రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా మంగళవారం చేసిన అవమానకరమైన వ్యాఖ్యలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసిందని పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు గురువారం ఒక పత్రిక ప్రకటనలో విడుదల చేశారు. కేంద్ర హోంమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి హోంమంత్రి రాజీనామా చేయాలని, క్షమాపణ డిమాండ్ చేశారు.

అమితషా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిది

పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ పార్లమెంట్ సభ్యత్వం, రద్దుచేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ముఖ ద్వారం ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాలు, కేవీపీఎస్ ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్, ఆది జాంబవ అరుంధతి, బుద్ధిష్టి సొసైటీ, పాంథర్స్, బహుజన మహ నీయుల శోభయాత్ర జిల్లా రాష్ట్ర నాయకులు, జుట్ల, హనుమంతు, ఆది లక్ష్మయ్య, సింగిరెడ్డి పరమేశ్వర్, ఎం కుర్మయ్య, డాక్టర్ నాగయ్య ,ప్రవీణ్ కుమార్, పాతూరు రమేష్, బాలకృష్ణయ్య, టంకర రాములు, తదితరులు పాల్గొన్నారు

అమిత్‌షా పదవికి రాజీనామా చేయాలి

- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ,
సెల్ అధ్యక్షులు ఎం.సాయిబాబా

పార్లమెంట్ సాక్షిగా బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. సాయిబాబా డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం న్యూటౌన్ లోని ఆర్అండ్ బి చౌరస్తా సర్కిల్ లో గురువారం కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఫహీం, మహబూబ్నగర్ అసెంబ్లీ ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్ , మైనార్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ ఫక్రుద్దీన్, మహబూబ్‌నగర్ మండల ఎస్సీ సెల్ నాయకులు నాగయ్య, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాజు నాయక్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, వైస్ ప్రెసిడెంట్ తాహెర్, నాయకులు మొయిజ్, అప్సర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులురహీం,ఇమ్రాన్,అక్బర్,జహీర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ...

లక్ష్మినారాయణ కు కేంద్ర సాహిత్యం అకాడమీ అవార్డు పట్ల హర్షం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రముఖ కవి కథానికుడు వ్యాసకర్త విమర్శ కుడు తెలుగు కవి అయిన పెనుగొండ లక్ష్మినారాయణ కు ఈ ఏడాదికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించడం హర్షదాయ కమని తెలంగాణ సాహితీ తరపున జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఖాజా మైనద్దీన్ కొప్పోలు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.శ్రామిక పక్షపాతిగా రచనలు చేస్తూ అన్యాయం మొలిచిన చోట దోపిడి పై తన కలాన్ని గళాన్ని ఎలుగెత్తి చాటిన కవి పెనుగొండ లక్ష్మీనారాయణ అని, ఆయన అభ్యుదయ రచయితల సంఘంలో వివిధ పద వులను పోషించి ప్రస్తుతం జాతీయ అధ్యక్షు నిగా సేవలందిస్తున్నారని ఈ అవార్డు ఆయనకు రావడం సముచి తమని ఈ సందర్భంగా వారు కొని యాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

22న ఆశా బస్సు జాత

నవ తెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీ యూ,మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బస్సు జాత కర పత్రంను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టినవిధంగా 18వేల వేతనం అమలు పరచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ గ్రాటివిటీ,పెన్షన్స్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆశా రాష్ట్ర బస్సు జాత తిరుగుతూ 22వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వస్తుంద తెలిపారు.కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు నహీదా,సీఐటీయూ నాయకులు జాంగిర్ ఆశ యూనియన్ నాయకురాలు శ్యామలమ్మ కిష్టమ్మ ,భగవంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయాభివృద్ధికి ఐదెకరాల భూమిని కెటాయించాలి

నవతెలంగాణ -నవాబ్ పేట/ జడ్చర్ల



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో దట్టమైన అడవిలో ఉన్న వేలాదిమంది భక్తులు కొలిచే ప్రసిద్ధి చెందిన ఫతేపూర్ మైసమ్మ ఆలయాభివృద్ధికి అటవీ భూమి సమస్య ఆటంకంగా మారిందని,ఆ సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం జరిగిన అసెంబ్లి సమావేశంలో అటవీశాఖ గిరిజనుల మధ్య భూ వివాదాలకు సంబంధించిన అంశంపై చర్చ జరిగిన తరుణంలో అనిరుధ్ రెడ్డి ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమి సమస్యను లేవనెత్తారు. నవాబుపేట మండల పరిధిలో ఉన్న ఫతేపూర్ మైసమ్మ ఆలయం అప్పన్నపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోతోందని వాపోయారు.నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకొనే ఈ ఆలయం అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమిని ఆలయానికి ఇచ్చే విషయంగా డీఎఫ్ఓ ప్రతిపాదనలు కూడా పంపారని, ఇక్కడున్న అటవీ భూమికి బదులుగా మరో ప్రాంతంలో 5 ఎకరాల భూమిని అటవీశాఖకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు.మరో ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించే 5 ఎకరాల భూమిని తీసుకొని ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఉన్న అటవీభూమిని ఆలయానికి ఇస్తే మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈవిషయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బదులిస్తూ,అటవీ భూ వివాదాలు అనేక ప్రాంతాల్లో ఉన్న మాట వాస్తవమేనని,ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

24వ వార్డులో కౌన్సిలర్ పర్యటన

నవతెలంగాణ- జడ్చర్ల



పట్టణంలోని 24 వార్డులో కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి పర్యటనలో భాగంగా కాలనీలోని డ్రైనేజీ, రోడ్లను పరిశీలించారు మురికిగా ఉన్న కాలువలను తక్షణమే జేసీబీ సాయంతో మున్సిపల్ సిబ్బందితో డ్రయినేజీ కాల్వలను శుభ్రం చేయించారు. గుంతలుగా ఉన్న రోడ్లను మొంరంతో చదును వేయించారు. కాలనీలో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడుతూ కాలనీలను రోడ్లను డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్ల పైన వేయకుండా జాగ్రత్త పడాలన్నారు.ఇండ్లను రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హమినిచ్చారు.కార్యక్రమంలో ఎన్నం రమేష్,రమేష్ రెడ్డి, గోపాలకృష్ణ, లక్ష్మయ్య శ్రీనివాసులు, గుమ్మల రఘు, పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో హర్షిత్ రెడ్డీ ప్రతిభ

నవతెలంగాణ జడ్చర్ల



చీఫ్ మినిస్టర్ కప్ కిక్ బాక్సింగ్ జిల్లా ప్రథమ బహుమతి కాల్వ రాఘవ హర్షిత్ రెడ్డీ సాధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా ఉత్సవాల్లో భాగంగా కిక్ బాక్సింగ్ లో జడ్చర్ల రంగనాయక స్వామి గుట్ట అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి తనయుడు కాల్వ రాఘవ హర్షిత్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కోచ్ లు క్రీడాకారులు అభినందించారు. తన కొడుకు ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉంది అని కాల్వా రాంరెడ్డి. అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు 25 నుండి 30 ఇండ్లు సర్వే పూర్తి చేయాలని అధికారుల ఆదేశం అన్నారు. అదేవిధంగా దేవరపల్లి గ్రామంలో 2024-25 సంవత్సరానికి గాను నర్సరీ పనుల్లో బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాలు నాటడం త్వరగా పూర్తి చేయాలని వన సేవకులను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీలలో మొక్కలు ఎండిపో కుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు పాల్గొన్నారు.

అమిత్‌షా మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను హేళన చేస్తూ వాఖ్యా నించడాన్ని సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యసభలో అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను హేళన చేస్తూ మాట్లాడారన్నారు. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ పార్లమెంట్‌లో సీపీఎం, అన్ని ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. దళితులు, అనగారిన, పేద ప్రజలకు పెన్నిధిగా ఉన్న ఆయనను అవమానపరచడమంటే భారతదేశ రాజ్యాంగాన్ని అవమానపరచడమేనన్నారు. వెంటనే అమిత్‌షా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సీపీఎం రాబోయే కాలంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.

బీఆర్ఎస్ విధానాలనే అవలంభిస్తోంది

- ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం అమలేమైంది..
- సంఘం జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ

నవతెలంగాణ-వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంభిస్తోందని, ఈ రెండింటికి ఏమీ తేడా లేదని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ.బుచ్చమ్మ విమర్శించారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గురువారం ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరిచి, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయిం చుకుంటుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనైనా ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విషయాలను ఆశ వర్కర్లకు వివరించేందుకు ఈనెల 23న ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సుజాత నిర్వహిస్తున్నామని తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రానికి ఆశ వర్కర్ల బస్సు యాత్ర 23న వస్తుంద`న్నా రు. ఈ బస్సు జాతలో ఆశవర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రతం చేయా లని పిలుపునిచ్చారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని, ఏఎంసీ టార్గెట్లు పెట్టి వేధింపులకు గురి చేయరాదని డిమాండ్ చేశారు. అనంతరం బస్సు జాత పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య, నాయకులు గిరిజ, ఇందిరా, సుజాత, లక్ష్మీదేవి, జ్యోతి, చిట్టెమ్మ, అనిత, బాలమణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఆశావర్కర్స్



సమావేశంలో మాట్లాడుతున్న ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ

బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని చదవాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



విద్యార్థినులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

రానున్న బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలను ఆయన సందర్శించారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్‌లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూ చించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఆయన వెంట జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ సరస్వతి, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలకులకు పాలన మీద పట్టు లేదు

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి, కృష్ణానాయక్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కాంగ్రెస్ పాలకులకు పాలన మీద పట్టు లేదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ అన్నారు. గురువారం వారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ రూ.2లక్షలు చేస్తామని రైతులను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా దేవుళ్ల మీద ఓట్లు వేసి ఖచ్చితంగా రుణమాఫీ చేస్తామని తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయారన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో దాదాపుగా 90 వేల మంది రైతులకు అన్ని సీజన్లో కలిపి మొత్తం రు.907 కోట్లు చెల్లించిందన్నారు. రైతుబంధు తీసుకున్న వారిలో దాదాపు దాదాపు 80 శాతం మంది రైతులు పంట రుణాలు తీసుకుంటారన్నారు. నియోజకవర్గంలో రుణాలు తీసుకున్న వారిలో సగం మందికి కూడా రుణ మాఫీ కాలేదన్నారు. మిగితా వారి పరిస్థితి ఏంటని వారు ప్రశ్నిస్తే కాంగ్రెస్ పాలకుల నుంచి సమాధానం లేదన్నారు. వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 43,601 మంది రైతులు రుణాలు తీసుకుంటే అందులో 28,406 మందికి మాఫీ అయిందని ఇంకా 15,190 మందికి రుణ మాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ పాలకులు మాయమాటలతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన రైతులందరికీ రూ.2లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

సంఘానికి భవనం కేటాయించండి

- మున్సిపల్ చైర్‌పర్సన్‌కు నాయీ బ్రాహ్మణ సంఘం వినతి



మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు


పెబ్బేరు పురపాలక కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘానికి నూతన భవనం కేటాయించాలని నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు పూర్తిగా సహకరిస్తున్నామని అందులో భాగంగా మా సంఘ భవనం కూడా కూల్చివేత గురవుతుందన్నారు. అందుకుగాను సంఘ భవనం కోసం స్థలం, భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రె స్వామి ,మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, మేకల సుమతి ఎల్లయ్యయాదవ్, పట్టణ నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థుల నుంచి తార్నాకలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, డ్రాఫ్ట్మెన్ సివిల్ ట్రేడ్లలో పాసైన వారు ఆన్‌లైన్‌లో ఈనెల 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని మరింత సమాచారం కోసం అప్రెం డ్షిప్ సెక్షన్ ఆఫీసర్, ఫోన్ నెంబర్ 9849244030ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కంటోన్‌పల్లి గ్రామానికి చెందిన అర్ల వెంకట మ్మ, తోట లక్ష్మీ, పెద్ది యాదమ్మకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పం చ్ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించండి

- కలెక్టర్‌కు బీసీ సంఘం నాయకుల వినతి



కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం ఇస్తున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాలంటూ గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి బీసీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి కురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల నుంచి ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ విద్యార్థులు పై చదువులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కాలర్‌షిప్ రూ.20వేలు, కర్ణాటకలో రూ.15 వేలు ఇస్తుంటే తెలంగాణలో మాత్రం రూ.5,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఈ ప్రభుత్వంలోనైనా ఎస్సీ, బీసీ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఆయన కోరారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఈబీసీ ,ఫీజు బకాయిలు మొత్తం రూ.4వేల కోట్లను వెంటనే చెల్లించాలని, కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్ రూ.20 వేలు, ఇంటర్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పెంచి ఇవ్వాలని, గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, విదేశాల్లో చదివే బీసీలకు రూ.20 లక్షల స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చెట్లను తొలగించిన వారిపై చర్య తీసుకోండి

- బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



తొలగించిన చెట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని మూడో వార్డులో ఉన్న ట్రీ పార్క్‌లో చెట్లను తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు చెట్లను తొలగించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మంద అక్కమ్మ, ఎల్ల స్వామితో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ పాలకవర్గం 4 సంవత్సరాల క్రితం ట్రీ పార్కు ఏర్పాటు చేసి దాదాపు 200 మొక్కలు నాటారని వాటిని రాత్రికి రాత్రే తీసివేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే భావనతో మొక్కలను నాటుతుంటే ఎలాంటి తీర్మానాలు లేకుండా ఇష్టారాజ్యంగా అర్ధరాత్రి చెట్లను తొలగించడం సహించరానిదన్నారు. రోడ్డు విస్తరణ బాధితులకు స్థలాలు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నా చెట్లను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్‌కు సైతం చెప్పకుండా పాలకవర్గమే చెట్లను తొలగించిందని ఆరోపించారు. గతంలో ఆడిటోరియం కోసం స్థలాన్ని ఏర్పాటు చేశామని, పాలకవర్గం మొక్కలు నాటి నందున ప్రజలకు ఆహ్లాదకరంగా ఉంటుందని భావించామన్నారు. ఏకపక్షంగా చెట్లను తొలగించడం సరైన కాదని చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, దయాకర్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, శివకుమార్, జగదీశ్వర్‌రెడ్డి, రాములు యాదవ్ పాల్గొన్నారు.

22న ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-వనపర్తి

పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డీసీపీ పి.మధుకర్‌స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 22న పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దగూడెం శివారులోని తిరుమలయ్య గుట్ట వద్ద గల రేడియంట్ హైస్కూల్లో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో హైదరాబాదులోని కిమ్స్, ఎల్‌వి ప్రసాద్, గ్రేస్, హోలిస్టిక్ తదితర కార్పొరేట్ హాస్పిటల్స్‌కు చెందిన సుమారు 40 మంది ప్రముఖ డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వ హిస్తారని తెలిపారు. ఈసీజీ, టూడీ ఏకో, బోన్ మాస్ డెన్సిటీ, జీఆర్ బిఎన్, మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఉచింతంగా మందులు అందజేస్తారని తెలిపారు. అనంతరం రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 7981668150 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి

దళిత సంఘాల డిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు

రాజ్యాంగంపై పార్లమెంటులో జరిగిన చర్చలో హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారంటూ దళిత సంఘాల నాయకులు గురువారం అమరచింతలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దళిత హక్కుల పోరాట సమితి, దళిత సంఘం, మాల మహానాడు నాయకులు మషప్ప , రవీందర్, భాస్కర్, అబ్రహం మాట్లాడుతూ లోక్ సభలో అమిత్ షా కాంగ్రెస్ నాయకును ఉద్దేశించి రోజు అంబేద్కర్ జపం చేసే కంటే భగవంతున్ని స్మరిస్తే కొన్ని జన్మల వరకు స్వర్గ ప్రాప్తి వస్తుందని అనడం అంబేద్కర్ ను అవమానించడమేనన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్‌ను పార్లమెంటులో భగవంతుని కంటే తక్కువ చేసి చూపించడం తగదన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికి తోచిన విధంగా భగవంతుని ప్రార్థించుకోవచ్చని అలాగని ఈ విషయంలో అంబేద్కర్ పేరును ప్రస్తావించడం సరికాదన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్‌షా ను మంత్రివర్గం నుంచి, బీజేపీ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్‌షా తన వ్యాఖ్య లు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఎర్రన్న, శ్యాంసుందర్, సౌలు, దినకర్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత సంఘం నాయకులు

పెండింగ్ బిల్లులు చెల్లించండి

నవతెలంగాణ- తెలకపల్లి

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ గురువారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చటమౌని సుధాకర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కింద ప్రభుత్వ పాఠశాలలో నూతన భవనాలు, పాత భవనాలకు మరమ్మతులు, విద్యుత్, టాయిలెట్లు తదితర పనులు చేసి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదన్నారు. అప్పులు తెచ్చి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో మన ఊరు మనబడి పనులు చేసిన కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

టీఎస్ యూటీఎఫ్ కల్వకుర్తి మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నెహ్రూ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పి.రాజా, ఉపాధ్యక్షులుగాఆంజనేయులు, ప్రసన్న, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్, కమిటీ సభ్యులుగా అంజలి, టి సుజాత, ఇ.పద్మ, యు.కృష్ణయ్య, మల్లేష్, నరసింహులు, రామలింగం, కే.రాజు, ఎల్లయ్య గౌడ్, షీలా, శశికళ, హస్లీ ,యు.రమేష్, రాధాకృష్ణ , బి.చంద్రశేఖర్ బాలమణి, బలరాం, అజయ్, మహేష్, పాండు, బ్రహ్మయ్యను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు జిల్లా ,రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బాల్ రాజు , జిల్లా కార్యదర్శి రామేశ్వరయ్య జిల్లా ఆడిట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెదకారుపాముల ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ అధ్యక్షుడు విసిరెడ్డి బాలకోటి రెడ్డి, రోటరీ సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజాకృష్ణ గురువారం ఐదు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగపూరి విష్ణు, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, ప్రధానోపాధ్యాయుడు ఖాజా జియావుద్దీన్, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దొండ వరలక్ష్మీ , ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన పోలీసులు



నవతెలంగా -పెద్దకొత్తపల్లి

కొంతకాలంగా కేంద్రంలో తిరుగుతున్న మతిస్థిమితం లేని యువకుడిని గుర్తించిన కాంగ్రెస్ నాయకులు గుమ్మకొండ రమేష్, నక్కలపల్లి ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ ఎస్సై సతీష్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందిచిన ఎస్సై గురువారం మతి స్థిమితం లేని యువకుడిని సబ్బంది సహకారంతో స్టేషన్‌కు తెచ్చి సపర్యాలు చేసి కొత్త బట్టలు తొడగించి మానవతం చాటుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మకొండ రమేష్, నక్కలపల్లి ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, స్థానిక పోలీసులను కొల్లాపూర్ సీఐ మహేష్, స్థానికులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

సాగునీరే ధ్యేయంగా రిజర్వాయర్ నిర్మిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- బల్మూరులో రైతులతో సమావేశం
- ప్రాజెక్టును రాజకీయం చేయరాదు
- ఏండ్ల నాటి నీళ్ల కల నెరవేరనుంది



నవతెలంగాణ - బల్మూరు

అచ్చంపేట నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ధ్యేయంగా బల్మూరులో రిజర్వాయర్ నిర్మించి తీరుతామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బొజ్జ సంధ్యారెడ్డి ఇంట్లో మండల రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బల్మూరులో రిజర్వాయర్ నిర్మాణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఈ ప్రాంత ఎమ్మెల్యేగా నేను కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు వివరించారు. రిజర్వాయర్ నిర్మాణంతో బల్మూరు, లింగాల, అచ్చంపేట, అమ్రాబాద్, ఉప్పునుంతల, తెలకపల్లి మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందన్నారు. గతంలో కొందరు ప్రాజెక్టు కావాలని, నేడు వద్దంటున్నారని ఇది కేవలం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ లబ్ధి కోసమేనన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉప్పునుంతలలో మాట్లాడుతూ బల్మూరులో రిజర్వాయర్ నిర్మాణం ఏమయ్యిందని అక్కడ ప్రశ్నించి, బల్మూరుకు వచ్చి రిజర్వాయర్ నిర్మాణం వద్దంటూ ప్రజలను అయోమయానికి గురి చేయడం సరియైన పద్ధతి కాద న్నారు. త్వరలోనే రిజర్వాయర్ శంకుస్థాపన పనులు రీ డిజైన్ పనులు చేపట్టేం దుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, నాయకులున్నారు.

లావు వడ్లకు రూ.500 బోనస్ వర్తింపజేయాలి

- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఎలాంటి షరతులు లేకుండా సన్న వడ్లతో పాటు లావు వడ్లకు రూ.500 బోనస్ వర్తింపజేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పంట పండించి అమ్మకానికి వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొస్తే వడ్లకు మాచర్ సరిపోలేదని ఏవేవో కుంటి సాకులు చూపిస్తూ తరుగు పేరుతో ఒక క్వింటాకు 10 కిలోల వడ్లు అదనంగా తీసుకుని రైతులను మార్కెటింగ్ వ్యవస్థ మోసం చేస్తుందని అన్నారు. అదేవిధంగా వరి ధాన్యం ఎండినా కూడా హమాలీలు లేక సకాలంలో కాంట చేయకపోతే అకాల వర్షాలు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. మండల వ్యవసాయ అధికారి జోక్యం చేసుకొని వివిధ గ్రామాల నుంచి రైతులు తీసుకొచ్చిన వరిధాన్యాన్ని త్వరగా కాంట చేసుకుని వారికి ఉపశమనం కలిగించాలన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరిధాన్యంపై రూ.500 బోనస్ హామీ ఇచ్చిన ప్రకారం సన్న వడ్లు, లావు వడ్లు అనే తేడా లేకుండా అన్నింటికీ బోనస్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు జి.రాజు, కౌసల్య, మద్దిలేటి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి, గైడ్ టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల బయోసైన్స్ ఫోరం తరపున నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ టెస్టులో కొల్లాపూర్ మండలానికి చెందిన జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.వెంకటేష్ జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థి కే.వెంకటేష్, గైడ్ టీచర్లు ఎం.ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ కృష్ణ, అల్వాల్ అర్జున్ గౌడ్, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి, భాస్కర్, గాల్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశత్తు నిప్పంటుకొని పూరి గుడిసె దగ్ధం


- రూ.3 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగా-ఉప్పునుంతల

మండలంలోని పెనిమిల్ల గ్రామానికి చెందిన తుర్పటి కృష్ణయ్యకు చెందిన పూరీ ఇల్లు బుధవారం రాత్రి ప్రమాదవశత్తు నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుజాత తెలిపిన వివరాల ప్రకారం కృష్ణయ్య అతని భార్య వృత్తిరీత్యా హైదరాబాదులో కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామానికి వచ్చిన వారు రాత్రి వంట చేసుకుని నిప్పులు చల్లార్చకుండా వేరే వారి ఇంట్లో పడుకున్నారు. గాలి దాటికి నిప్పురవ్వలు చెరిగి తమ ఇంటిపై కప్పుకున్న జమ్ముసోప్పలోపడి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో విలువైన వస్తువులైన తన కొడుకు బైకు వ్యవసాయ పనిముట్లైనా రెండు మోటర్లు వంట సామాగ్రి తదితర వస్తువులు సుమారు మూడు లక్షల విలువచేసే వస్తువులు కలిపోయినట్లు అధికారులు అంచనా వేశారు. కొత్త ఇల్లు రాపించుకుందామని వస్తే ఉన్న ఇల్లు కాలిపోయిందని ఆ వృద్ధ దంపతుల రోదన అందరిని కలచివేసిందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పట్టపగలే దొంగతనానికి పాల్పడిన దుండగులు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతూ దొంగతనానికి చాలా ఆధునికతను ఉపయోగిస్తూ పాల్పడుతున్నారు. రెండు నెలల క్రితం కూడా దుండగులు చాలా చాకచక్యంగా ఇంట్లో కారం పొడి చల్లి దొంగతనానికి పూనుకున్నారు. అదే సంఘటన మరొకసారి ప్రభుత్వాసుపత్రి ప్రక్కన ఉన్న ఏకాంబార్ రెడ్డి ఇంట్లో చోటు చేసుకుంది. ఈనెల 11న ఆయన షాద్‌నగర్ వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. సీఐ మహేష్ వివరాల ప్రకారం కేజీ వెండిని దుండగులు దోచుకున్నట్టు తెలిపారు. మండలంలోని ప్రజలందరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అలా చేయడం ద్వారా చాలా వరకు దొంగతనాలను నియంత్రించవచ్చని వారు తెలిపారు.

ఆటో, స్కూటీ వాహనం డీ..

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆటో, స్కూటీ వాహనం ఢీకొన్న సంఘటనలో కల్వకుర్తికి చెందిన డి.శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. కల్వకుర్తికి చెందిన డి.శ్రీనివాస్ తన స్కూటీ వాహనంపై హైదరాబాద్ వైపు వెళ్తుండగా పెద్దాపూర్ గ్రామ సమీపంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ఆటో ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు గాయాలు కాగా అటుగా వెళ్తున్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ గాయపడిన శ్రీనివాసులును అంబులెన్స్ ఎక్కించి చికిత్స నిమిత్తం తరలించారు.

ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కల్వకుర్తి : నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్-2025ను గురువారం కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. వాసవి అమ్మవారికి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆర్యవైశ్య నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, కోశాధికారి శివా జగదీశ్వర్, అదన ప్రధాన కార్యదర్శి శ్రీధర్, పియర్వో మిర్యాల రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కల్వ రమేష్, వాస శేఖర్, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, జూలూరి బాలస్వామి, గుండ కృష్ణయ్య, వాసవి క్లబ్ సభ్యులు ఆంజనేయులు, అశోక్, బాదం రాఘవేందర్, ఆవోప కార్యదర్శి శోభన్ బాబు, జిల్లా పిఆర్‌ఓ సభ్యులు కొండూరు కృష్ణయ్య దాచేపల్లి మనోహర్, దాచేపల్లి తిరుపతయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి పాపిశెట్టి శ్రీనివాస్, గందె రవి, రైస్ మిల్లర్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రారంభించాలి

- రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్



నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామారావుకు విన్నవించారు. గురువారం మార్కెట్ యార్డును సందర్శించిన చైర్మన్‌ని కలిసి మార్కెట్ యార్డ్ యొక్క పరిస్థితిని వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కొన్ని సంవత్సరాలుగా వృధాగా వదిలివేయడంతో వ్యాపారులు రైతుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని, అదే మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రారంభిస్తే మధ్య దళారుల నుంచి రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. కోట్ల రూపాయలు పెట్టి మార్కెట్ యార్డును నిర్మిస్తే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు ప్రారంభించాలని వారు కోరారు.

అర్హులైన రైతులకు..

పీఎం కిసాన్ లబ్ధి చేకూరేలా కృషి చేయండి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో అర్హులైన రైతులకు పీఎం కిసాన్ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి వ్యవసాయ అధికారులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం, దీని లక్ష్యం. చిన్న, సన్నకారు రైతులందరికీ సంవత్సరానికి రూ.6వేల వరకు కనీస ఆదాయ మద్దతును అందించడం అని తెలిపారు. జిల్లాలో 2019 సంవత్సరానికి సంబంధించిన పాస్ పుస్తకాలు కలిగి ఉండి అర్హులైన రైతులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా లబ్ధి చేకూ రిలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,94,908 మంది రైతులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా ఇప్పటివరకు రూ.565.22 కోట్ల నగదు రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ అయ్యాయని తెలిపారు. కేవైసీని తప్పని సరిగా చేయించాలని అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరి శీలించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పీఎం కిసాన్ యోజన కింద, ప్రభుత్వం అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ.6వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మండలస్థాయి వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన వారికి లబ్ధి చేకూరాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ డెస్క్ : ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం చారగొండ మండలంలోని జూపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిర మ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరా లను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహిచడం జరుగుతుందన్నారు.

జిల్లావ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించి, ప్రతి రోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ విధానం ద్వారా సమర్పించడం జరు గుతుందన్నారు. అధికారులు ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్‌లో పొందుపర్చాలన్నారు.

అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూ రు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుం డా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

మెను ప్రకారం భోజనాన్ని అందించాలి : కలెక్టర్



నవతెలంగాణ-వంగూరు

నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. గురువారం వంగూరు మండలంలోని జాజాల గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచే నేరుగా కూర్చొని మాట్లాడి భోజనం చేస్తూ విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మంచి విద్యని బోధించినట్లయితే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినట్లయితే సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు.

హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. రాజ్యసభలో హోం మంత్రి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పైన చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. గురువారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అహంకారపూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పిపైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదు. సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానం. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్ షా, బీజేపీ వారి ఆలోచనలో కులతత్వంతో ఉన్నారని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరో సారి రుజువు అయ్యిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం,భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అశోక్, రామయ్య, మధు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేశారు.



కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు తిమ్మస్వామి, రాము, లక్ష్మయ్య, సురేష్, మాధవి, లక్ష్మి, చెన్నమ్మ, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : దేశ ప్రజలకు కేంద్రమంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రమౌళి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నిరసనలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బాలస్వామి, బక్కయ్య, కాసిం, చాంద్ పాషా, గణేష్, మహేష్, రాజు తదితరులు ఉన్నారు.

కోడేరు : కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం రాజ్యసభలో అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని జపం చేసే దానికంటే అదేదో దేవుని స్మరించుకుంటే ఏడు తరాలు మీకు మంచి జరుగుతుంది. పరలోకంలో మీకు శాంతి లభిస్తుందని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీఎస్పీల నాయకులు పాల్గొని అమిత్ షాకు వ్యతిరేకంగా నిరసన చేశారు. అనంతరం అఖిల పక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.


కల్వకుర్తి : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ(ఎం), ప్రజా




సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం నిరసన చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించిన నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు, ఏపీ మల్లయ్య, కేవీపీఎస్ నాయకులు పరుశరాములు, జగన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్, మబ్బు రామరాజు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ అంబేద్కర్‌ను మతోన్మాది, దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి పబ్బం పాడుకునే బీజేపీ నాయకులు, ప్రపంచ మేధావిని పార్లమెంట్‌లో అవమానించడం సిగ్గు చేటని, దేశ ప్రజలు వీరిని క్షమించాలని దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్ ఘాటుగా విమర్శించారు. అమిత్ షా వెంటనే యావత్ భారతదేశానికి, దళితులకు క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తిమ్మాజిపేట : పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బెశరత్తుగా క్షమాపణ చెప్పాలని స్వేరోస్ రాష్ట్ర నాయకులు గిద్దె విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన మీరు భారత దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమలు చేపడతామని హెచ్చరించారు.







కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రాత పరీక్ష రద్దు చేయాలి

- మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్ యుద్దీన్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలకు రాత పరీక్ష రద్దు చేసి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఫసియోద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6వేల మంది కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తూ దాదాపుగా 20ఏళ్లుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న పనికి తగ్గ వారితోషకం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ మాత్రం ఏకపక్షంగా పరీక్ష పద్ధతి నిర్వహించి ఎంపిక చేయాలని దుర్మార్గపు ఆలోచన చేస్తుందని, దీని మూలంగా 20ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంల సీనియారిటీపోతుందన్నారు.

పర్మినెంట్ చేయకుండా ఎగ్జామ్ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తానడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాత పరీక్ష రద్దుచేసి వెంటనే అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు అంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, బాలస్వామి, శివరా ములు, సుగుణ, అరుణ, శివాని, మంజుల, కృష్ణవేణి, హైమావతి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు

ఎంఈఓకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్, పెంట్లవెల్లి ఉభయ మండలాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంఈఓ ఎస్.చంద్రుడుకు బదిలీ వీడ్కోలు, నూతనంగా ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన పి.ఇమ్మానుయేలుకి ఆత్మీయ అభినందన సభ కొల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ ఎంఈఓ యస్.చంద్రుడు మాట్లాడుతూ వృత్తిని బద్ధతతో, నీతి నిజాయితీగా, అందరి సహాయ సహకారాలతో రెండేళ్లపా టు కొల్లాపూర్, పెంట్లవెల్లి ఉభయ మండలాల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించానని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొల్లాపూర్, పెంట్లవెల్లి ఉభయ మండలాల విద్యాధికారి పి.ఇమ్మానుయేలు మాట్లాడుతూ జిల్లాలోనే మండల విద్యావ్యవస్థను ముందు వరుసలో ఉంచుదామని, నిబద్ధతతో పనిచేసి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిద్దామని, ప్రభుత్వ పాఠశాలలను చక్కగా తీర్చుకుందామని, ఉపాధ్యాయుల వృత్తిపరమైన, సర్వీస్ పరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తా నని వారు కోరారు. వీడ్కోలు సభకు కాంప్లెక్స్ హెచ్ఎం శోభారాణి, పెంట్లవెల్లి మండల నోడల్ ఆఫీసర్ కురుమయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసులు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కె.కృష్ణయ్య, హెచ్ఎం ఎండీ.కుర్బాన్ అలీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ, ఉమ్మడి జిల్లా కార్యదర్శి బి.నారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి వెంకటరమణ, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



వెల్దండ : నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కురుమూర్తి అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ తమ ఇండ్లను తల్లిదండ్రులకు సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసగాళ్ల ఫోన్ కాల్స్‌ను గుర్తించి వీలైతే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాడి పరిశ్రమ సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన

తిమ్మాజిపేట : మండలంలోని మారేపల్లి గ్రామంలో గురువారం పాడి పరిశ్రమ సేంద్రియ ఎరువుల తయారీపై పశువైద్యాధికారి శ్రావణి అవగాహన కల్పించారు. గ్రామంలో 100 రోజులు పని పూర్తి చేసుకున్న ఉపాధి హామి కూలీలకు భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో పాడి పరిశ్రమ - సేంద్రియ ఎరువులు తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రావణి పాడి పరిశ్రమపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాం, ఎస్బిఐ ఫ్యాకల్టీ చరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



బోకస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై విచారణ జరిపించాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మూడవత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-అచ్చంపేట

ఏజెన్సీ ప్రాంతం పేరుతో మైదాన ప్రాంత గిరిజనులు ఏజెన్సీ సర్టిఫికెట్ పొంది అనేక రంగాల్లో ఉద్యోగాలు పొందినవారిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మూడవ శంకర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వారిని రిమోవెల్ సర్వీస్ ప్రకటి స్తూ చట్టపరంగా శిక్షించాలని, సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులను చట్టపకారం శిక్షించి, శాశ్వతంగా ఉద్యో గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గిరిజ న సంఘంగా ఏజెన్సీ పేరుతో మైదాన ప్రాంత గిరిజనులు ఏజెన్సీ సర్టిఫికెట్లు లక్షల రూపాయలు చెల్లించి అక్రమ రూపంలో సర్టిఫికెట్ తీసుకొని, ఫారెస్ట్, టీచర్స్, హెల్త్ డిపార్ట్‌మెంట్ అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందిన మైదాన ప్రాంత గిరిజనులను తొలగించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు న్యాయం చేసే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో స్థానిక చదువుతున్నట్టు బోనఫైడ్లు సృష్టించి ఉద్యోగ అవకాశాలు పొందిన ఉద్యోగులను తొలగించి అర్హులైన వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలని బోనఫైడ్ జారీ చేసిన అధికారులు ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘంగా అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసి చేసిన కొందరు అధికారులు పట్టించుకోలేదన్నారు.

పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతూ సర్టిఫికేట్ ఇచ్చి అర్హులైన ఏజెన్సీ గిరిజనులకు స్థానికంగా చదువుకున్న వారికి అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు. తప్పుడు ఏజెన్సీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని గుర్తించి ప్రభుత్వ కార్యాలయాలలో వారు జాబితాను ఫోటోలతో సహా నోటీసు బోర్డులో అతికించాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ ఎర్ర శీను

నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు జరుగుతున్న తరుణంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే వర్గీకరణ చేస్తామని ప్రకటించడాన్ని నిరసిస్తూ గురువారం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. పిలుపులో భాగంగా ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరుతున్న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులను పెంట్లవెల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టి పెరిగిన దళిత జనాభా అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. దళితులను విభజించి తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే మా సత్తా ఏంటో ఈ ప్రభుత్వాలకు చూపిస్తామని వారు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ ఎర్ర శ్రీనివాస్, మండల నాయకులు మూలే కుమార్, బిజ్జ రవి, నాగేటి మోహన్, మూలే రామకృష్ణ, పాలెం కేశవులు, జిల్లాల విష్ణు, కృష్ణ, ధర్మరాజు తదితరులు ఉన్నారు.



బిజినేపల్లి : మాలల పంతం.. వర్గీకరణ అంతం అనే నినాదంతో ఛలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మండల కేంద్రంలోని మాలలను ముందస్తుగా బిజినపల్లి ఎస్సై అరెస్టు చేశారు. మాలల అరెస్టులకు ఏ ఒక్క మాల కార్యకర్త కూడా భయపడొద్దని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు పోరాటం చేస్తూనే ఉంటారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేష్, తెలంగాణ మాల మహానాడు మండల వైస్ ప్రెసిడెంట్ కర్నె రాజేంద్రప్రసాద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల ఉదయ్, బీసం జగన్, ఎద్దుల రాజశేఖర్, ఎద్దుల శ్రీకాంత్, పురం రాములు, ఎద్దుల వసంత, గుండెల్ల ఆనంద్, ఎద్దుల దాము పాల్గొన్నారు.



నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష



- రూ.55 వేల జరిమానా

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన నిందితునికి గురువారం 19-12-2024న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రు. 55 వేలు జరిమాన విధించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడిగి రాజేష్ గౌడ్ తండ్రి చంద్ర శేఖర్ గౌడ్ (26)లు మక్తల్ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన వ్యక్తి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ అద్దె భవనంలో ఉంటూ సహజీవనం చేస్తూ ఉండేవారిమని కొన్ని రోజుల తర్వాత రాజేష్ గౌడ్ వాల ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకుంటాలేరని నన్ను అవాయిడ్ చేస్తూ ఉండి తరుచుగా నన్ను నానా బూతు మాటలు తిడు తూ వేధించసాగాడని, పెళ్లి చేసుకుంటానని చెప్పి నన్ను శారీరకంగా అనుభవించిన రాజేష్ గౌడ్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని 28 - 8 - 2021న మక్తల్ పోలీస్ స్టేషన్లో యువతి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా అప్పటి మక్తల్ సీఐ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి చార్జిషీట్ కోర్టులో నమోదు చేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిల ఆదేశాల మేరకు.. కోర్టు డ్యూటీ అధికారులు కబీర్, బీమ్ రాజ్ , కోర్టు లైజనింగ్ అధికారి కృష్ణయ్య గౌడ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించారు. గురువారం నింది తునిపై నేరం నిరూపణ రుజువైనందున జిల్లా జడ్జి తీర్పును వెల్లడించాడని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధి కారులను,పబ్లిక్ పాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించారు.

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

రైతులు ఆయిల్‌పామ్ సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలో గురువారం రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తో పాటు ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, సీనియర్ హార్టికల్చర్ సైంటిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరికి బదులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగవచ్చని సూచించారు. రైతులకు ఉచితంగా మొక్కలు అందజేసి సాగుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతులు అవగాహన పెంచుకొని ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా మన ప్రాంతంలో పామాయిల్ తయారు చేసే యూనిట్లను కూడా నెలకొల్ప వచ్చున్నారు. రైతు విద్యాసాగర్ మాట్లాడుతూ ఒకటిన్నర ఎకరాలలో మొక్కలు వేశామని తెలిపారు. మరో రైతు మాట్లాడుతూ ఖమ్మం రైతును ఇక్కడకు వచ్చి మొక్కలు తీసుకు పోతున్నారని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పది ఎకరాలు ఆయిల్ పాము సాగు చేసే రైతుకు వారానికి పాతికవేల ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ , జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ జె.సత్యనారాయణ, జిల్లా అధికారి చంద్రశేఖర్,ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి అధికారి సమీన తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ - 2024 ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి : తపస్

నవతెలంగాణ - మక్తల్



డీఎస్సీ 2024 ద్వారా అక్టోబర్ నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామకాలు అందుకున్ననూతన ఉపాధ్యాయులకు మూడు నెలలు అయిన ప్పటికీ కూడా జీతాలు ఇవ్వక పోవడం శోచనీయం. ఈ విషయన్ని సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకొని నూతన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్, మగనూర్, కృష్ణ మండలాల పక్షాన మక్తల్ ట్రెజరీ ఆఫీసర్‌కి గురువారం వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ,మాగనూర్, కృష్ణ మండలాల అధ్య క్షులు రవీందర్, బాబు రెడ్డి, నరసింహులు ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ప్రహల్లాద్, నరసింహా, రాజాంజనేయులు, సురేష్, జగదీష్,రాము, ప్రవర్ధన్, కురు మయ్య, నరసి ంహులు, వెంకటయ్య, రవి, శివరాజ్, జంబన్నతదితర ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



నవ తెలంగాణ - నారాయణపేట

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమని తెలంగాణ రైతు సంఘం నారాయణపేట జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పార్కు దగ్గర జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరానికి హాజరై మద్దతు తెలిపి ప్రసంగించారు. తెలంగాణ ఏర్పడితే కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్, ఉద్యోగ కార్మిక వ్యవస్థ ఉండదని, పర్మినెంట్ చేస్తామన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణకు 10 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పట్టించుకో లేదన్నారు. ప్రజాపాలన అంటున్న రేవంత్ రెడ్డి అయిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా పాలకులు అపహస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలి

- తహసీల్దార్ జమీల్



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని నారాయ ణపేట రోడ్డులో ఉన్న జ్యోతిరావు పూలే హాస్టల్‌ను తహసీల్దార్ జమీల్ మధ్యాహ్న భోజనాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విద్యార్థులను, మధ్యాహ్న భోజనం ఏ విధంగా చేస్తున్నారని వారికి ఎలాంటి భోజనాలు అందిస్తున్నారని దానిపై పరిశీ లించారు. విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ప్రిన్సిపాల్, వం ట నిర్వాహకులకు సూచించారు. బియ్యం నిల్వ ఉన్న గదిలేకి వెళ్లి, ఆహార పదార్థాల సామాగ్రి , స్టాకు రిజిస్టర్, తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను భోజన నాణ్యత గూర్చి అడి గి తెలుసుకున్నారు. తహసీల్దార్ జ్యోతిరావు పూలే హెచ్ఎంకు ,పౌష్టిక భోజనం కొనసాగించాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ చేయాలి'

నవతెలంగాణ - క్రిష్ణా

పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాల మహానాడు అధ్యక్షులు మహాదేవ్ అన్నారు. గురువారం జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు ..అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే నాయకులను కృష్ణ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్టబద్ధత కల్పించాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లే నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని, మాలలు ఎస్సీ వైరింగ్‌కి వ్యతిరేకం కాదని, అయితే రాజ్యాంగబద్ధంగా పార్లమెంటులో చట్టాన్ని రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు కృష్ణయ్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం జలాల్ పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కె.సురేష్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు సంబంధించి చట్టాలు ఉన్నాయని తెలిపారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని భూమిని బట్టి పంటలు సాగు చేయాలన్నారు. చీఫ్ రీగల్ ఎయిడ్ లక్ష్మి పతీ గౌడ్ మాట్లాడుతు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ యొక్క సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. అసిస్టెంట్ లిగల్ ఎయిడ్ నాగేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల..
సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ 9వ,10 వ తరగతి విద్యార్థుల కోడి గుడ్ల బిల్లులు, మెస్ బిల్లు గత 10 నెలలుగా పెండింగ్లో ఉన్నా యని, మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్‌కు విన్నవించారు. ఎక్కడో జరిగిన ఫుడ్ పాయిజన్ పేరుతో భోజనం పరిశీలన పేరుతో రోజుకు ముగ్గురు నుంచి నలుగురు అధికారులు సందర్శిస్తున్నారని భోజనం చేస్తున్నారని, మెనూ పాటించడం లేదని, రుచి సరిగ్గా లేదని, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. నాణ్యమైన బియ్యం సప్లై చేయకపోవడం వలన బియ్యం పొతం చేయడానికి ఒక మనిషిని కేటాయించాలని, అర్థిక భారం భరిస్తు న్నామన్నారు. మేము వేధింపులతో మాన సికంగా పని వత్తిడితో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని ఆవే దన వ్యక్తం చేశారు . ప్రభుత్వం ఇచ్చే గుడ్డు రేటుకు మార్కెట్ గుడ్డు రేటు చాలా తేడా ఉందని దీంతో ఒక్క గుడ్డు మీద రెండు రూపాయిలు అదనంగా ఆర్థిక భారం పడుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కోడి గుడ్డుకు సపరేట్ బడ్జెట్ కేటాయించాలని, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయ కులు యాదమ్మ మహా దేవమ్మ ,జ్యోతి ,రామేశ్వరి, ఫాతిమా, సాధక్ ఖాతున్ , సరళ, భారతి తదితరులు పాల్గొన్నారు.



సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలనిఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సర్కిల్ కార్యాలయంను గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ తనిఖీ చేశారు. సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేసి ఆఫీస్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, కేసుల పురోగతి పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలని సూచించారు. కేసుల దర్యాప్తు, వర్టికల్స్ పనితీరు కేసుల వివరాలను ఆన్‌లైన్ నిర్వహణ వంటి వాటిని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ పోలీస్ స్టేషన్ లో వర్క్ లోడ్ ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ కష్టపడి బాగా పని చేయాలని, అందరూ లోకల్ పరిధిలోనే ఉండాలని సూచించారు. నూతనంగా వచ్చిన కానిస్టేబుల్స్ అందరు పోలీస్ స్టేషన్లో ప్రతి వర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండి రొటేషన్ వైస్ గా అన్ని విధులు నిర్వర్తించాలని సూచించారు. సాంకేతిక వ్యవస్థపై దృష్టి సారించాలని, పోలీస్ శాఖ లో వస్తున్న నూతన ఆప్స్, సీసీటీఎన్ఎస్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పాత వాహనాలను, కండం అయిన వాటిని పోలీస్ హెడ్ క్వాటర్స్ కు పంపించాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవాలి, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాటు చేయాలని, అలాగే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని, ఆకస్మికంగా నాక బంది నిర్వహించాలని, ఆరుబయట మద్యం సేవించే వారిపై, మహిళలను వేధించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యం ఇచ్చేలా పోలీసు ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలని అన్నారు. ఫిర్యాదు దారులకు కేసుకు సంబంధించిన పూర్వపరాలను ఎప్పటికప్పుడు బాధితులకు వివరించాలని పేర్కొన్నారు. కేసుల దర్యాప్తు బాగా నిర్వహిస్తేనే నేరాల్లో నింధితులకు శిక్షలు పడతాయని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించకపోయిన, కేసుల దర్యాప్తులో అలసత్వం చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదుదారుడు నేరుగా పోలీసు స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేసేలా స్నేహపూర్వక వాతావరణ కల్పించాలన్నారు. బాధితుడు జిల్లాలో ఏ పోలీసు స్టేషన్ కైనా ఏ సమయంలోనైనా, ఏ విధంగానైనా పోలీసు స్టేషన్ కు వస్తే త్వరితగతిన స్పందించి ఒకే రకమైన స్పందన చూపాలని బేసిక్, విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, కృష్ణ దేవ్, రేవతి, ఏఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- బీఎస్పీజిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నవ తెలంగాణ - మరికల్

పార్లమెంటు సాక్షిగా దేశ రాజ్యాంగ రక్షకుడు ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బహుజన కుల ప్రజలకు అంబేద్కర్ దేవుడు అని అన్నారు. భారత రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకమని మరో సారి నిరూపితమయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ భిక్షతోనే కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తున్న విషయం అమిత్ షా కు తెలియధా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకి అసలైన దేవుడు అంబేద్కర్ అని , అలాంటి ప్రపంచ మేధావిని అవమానించడం బీజేపీ కుల, సంకుచిత రాజకీయాలకు నిదర్శనమన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే బీజేపీ ఈ రోజు దేశాన్ని పరిపాలించేదా? అని ప్రశ్నించారు. తక్షణమే దేశ ప్రజలకు బీజేపీ హోంమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధన్వాడ

పార్లమెంటులో అంబేద్కర్ గారిని అవమాన పరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ బీఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాయ్ అమ్మే వ్యక్తిని కూడా ప్రధానమంత్రిగా చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌దేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర పన్నుతున్నదన్న విషయం పార్లమెంటు సాక్షిగా బయట పడిందన్నారు. బాబా సాహెబ్ జోలికి వస్తే కబర్దార్ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వెంటనే దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ వెంకటేష్ ముదిరాజ్, బీఎస్పీ మండల అధ్యక్షులు రవి యాదవ్, మండల కో ఆర్డినేటర్ గుర్రం రాజు, మండల కోశా ధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇన్‌చార్జీ అశోక్, బీఎ స్పీ నాయకులు అరవింద్, కురుమూర్తి, మోగులయ్య,అజయ్‌కుమార్,వెంకటేష్,బాను పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. గురువారం అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం, తదితర ఎమ్మెల్యేలతో కలిసి నిరసన చేపట్టారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే అమిత్ షా కేంద్ర మంత్రి అయ్యారని గుర్తు చేశారు. అమిత్ షా ను తప్పించాలని డిమాండ్ చేస్తే బీజేపీ ఎంపీలు చేసిన తోపులాటతో లోక్ సభలో ప్రతి పక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోకాలికి గాయమైందని వాపో యారు. అమిత్ షాపై చర్యలు తీసుకునే వరకు తాము నిరసన బాట పడతామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలు తీసుకుంటే జీవితాలు నాశనం

- వాలంటీర్లు లక్ష్మీకాంత్ సంధ్య

నవ తెలంగాణ - ఊట్కూర్



మత్తు పదార్థాలు తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని వాలంటీర్స్ లక్ష్మీకాంత్ సంధ్య అన్నారు. జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాలపై ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు తీసుకుంటే జీవి తాలు నాశనం అవుతాయని, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని సూచించారు . అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయి ఆర్థికంగా, ఆరోగ్యంగా, మానసికంగా బాధ పడుతారన్నారు. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య లక్ష్మీకాంత్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంగీత, ప్రేమ కుమారి, శుభంగి, అంజమ్మ రామ్ చంద్రారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఓ బ్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డికి గత వారం రోజుల క్రితం తేనెటీగలు దాడి చేయడంతో తీవ్ర అస్వస్థతకు గురికాగా మహబూబ్ నగర్ లోని ఎస్ వి ఎస్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా గురువారం స్వగ్రామమైన ఓ బ్లా పూ ర్ గ్రామానికి చేరుకున్నారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆయన స్వగృహానికి చేరుకొని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



ప్రెస్‌క్లబ్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - క్రిష్ణా

ప్రెస్ క్లబ్ నూతన మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గురుప్రసాద్, జగన్నాథ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన అధ్య క్షులుగా అశోక్ గౌడ్ ,ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, వీ సురేష్ లను ప్రధాన కార్యదర్శిగా నర్సింహ . కోశాధికారిగా చెన్నయ్య గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా సురేష్‌గౌడ్, కథలప్ప,శేఖర్ గౌడ,రాజు, శ్రీనివాస్, సురేష్, మహేందర్, సురేష్, రాము ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

- వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ గౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల మినీ పోస్టులు ఇచ్చిన హామీ 8/8 ప్రకారం వికలాంగుల రాజకీయం కల్పించాలని వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ గౌడ్ కోరారు. గురువారం ఆయన హైదరాబాదులోని మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నివాసంలో ఎమ్మెల్యేను కలిసి సంఘం తర ఫున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి మాట్లా డుతూ అసెంబ్లీలో రిజర్వేషన్ గురించి మాట్లాడుతూ చెప్పడం హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

పాతపల్లిలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే



నవతెలంగాణ - ధన్వాడ

మండలంలోని పాతపల్లి గ్రామంలో గురువారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా అలవేల ఇంటిదగ్గర వెళ్లి సర్వే చేస్తుండగా ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు 13 సంవత్సరాల నుంచి నా బేస్మెంట్ పై గుడిసె వేసు కొని జీవనం కొనసాగిస్తున్నానని మండల అధికారి చంద్రయ్యకు వివరించారు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఇప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో నాకు ఇల్లు వస్తాదని రేవంత్ రెడ్డి సీఎం నిరుపేదలను ఆదుకుంటాడని నాకు ఇల్లు ఇవ్వాలని కోరుకుంటూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మేము నిరుపేద కుటుంబం మాకు ఇల్లు లేవు మాకు ఆదుకోవాలని అడగడంతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇంటికి ప్రభుత్వ అధికారి ముందు అలివేల అడగడంతో అధికారి మేము ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలిస్తున్నాం ఇంటి యజమానురాలకు తెలిపారు. అలవేల మాకు మా గ్రామంలో పూరి గుడిసెలో జీవిస్తున్న మా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వాలని కోరారు.

పాత కురువగేరిలో చోరీ

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మరికల్ మండల కేంద్రంలో పాత కుర్వ గేరిలో పులి మామిడి ఆంజనేయులు, ఇంట్లో బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు 35 తులాల వెండి, 2 తులాల బంగారం, నగదు రూ.50 వేలు అపహరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.



నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో చేపట్టిన నిర్మాణపు పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల ఈ ఈ లు, డీ.ఈ లతో, టీఎస్ఎంఐడీసీ, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మంజూరైన వివిధ నిర్మాణపు పనుల పురోగతిని, అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈడబ్ల్యూఐడీసీ పరిధిలోగల నిర్మాణపు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని , ముఖ్యంగా కేజీబీవీ రాజోలీ, బాలసదన్ పూర్తి చేసి, నెలవారీ పురోగతి నివేదికలను అందించాలని ఆదేశించారు. టీఎస్ఎంఐడీసీ అధికారులను మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, క్రిటికల్ కేర్, సబ్ సెంటర్ల అసంపూర్తిగా ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫెడ్.డిఆర్ పనులు, రోడ్ల పనులు, విస్తరణ పనులు, బీటీ రోడ్లు, కనెక్టివిటీ, సీసీ రోడ్లను, భవనాల నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పెండింగ్ పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ పరిధిలో ఉన్న పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మంజూరైనా పనులన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చేపట్టిన పనులను త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని, పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, టీఎస్ఎంఐడీసీ డీ.ఈ శ్రీనివాసులు, ఈ.ఈ పీ.ఆర్ దామోదర్ రావు, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రగతి, ఏ.ఈలు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శరీర దృఢత్వం

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

క్రీడలు మన శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరచి, సమా జంలో సానుకూల మార్పులను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు హాజరై ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యం పెంచడమే కాకుండా,సమాజంలో మానవతా విలువలు, ఆత్మరక్షణ, సహకార భావనలను పెంపొందిస్తాయన్నారు. గద్వాల జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో గొప్ప ప్రదర్శన కనబర్చాలన్నారు. క్రీడలు కేవలం శారీరక శక్తినే కాక, క్రమశిక్షణ, అంకితభావం,ధైర్యం పెంచుతాయన్నారు. తైక్వాండో, కరాటే వంటి క్రీడలు సమాజంలో ఆత్మవిశ్వాసం, రక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా ఎదిగి, సమాజానికి ఉపయోగకరమైన ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు అవ్వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం100 మీటర్ల పరుగెత్తే పోటీని బాయ్స్, గర్ల్స్ వేరువేరుగా ప్రారంభించి, హ్యాండ్ బాల్ ఆటను కూడా ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా క్రీడాల అధికారి బీ.ఎస్ ఆనంద్, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలకు ఖండన : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత పార్లమెంట్లో భారత రాజ్యాంగ రూప శిల్పి అయిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ని అవమానపరిచేలా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యసభలో అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన ఉద్దేశ పూర్వక వ్యాఖ్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు బీజేపీ తన పుట్టుక నుంచి భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ని వ్యతిరేకిస్తూ వస్తుందని అన్నారు . అందులో భాగంగానే రాజ్యాంగాన్ని రద్దు చేసి మను ధర్మాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై భారత రాజ్యాంగంపై నిరంతరం వ్యతిరేకతను ప్రదర్శించడమే కాకుండా రాజ్యాంగ మౌలిక స్వరూపానికి తూట్లు పొడుస్తు మళ్లీ తామే రాజ్యాంగ పరిరక్షకుల లాగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. లౌకిక రాజ్యం కోసం పోరాడిన అంబేద్కర్ విలువ మతోన్మాదులకు ఏం తెలుసు అని ప్రశ్నించారు. కుల ఉన్మాదాన్ని కఠినంగా అమలు చేస్తూ బ్రహ్మణ ఆధిపత్య ధోరణితో కుల వివక్ష ,అణచివేత విధానాలకు మద్దతు పలుకుతూ సామాజిక న్యాయాన్ని ప్రజలకు దూరం చేస్తున్నదని విమర్శించారు. విద్వేష రాజకీయాలను వ్యతిరేకించి లౌకిక రాజకీయాల కోసం జీవితాంతం కృషి చేసిన అంబేద్కర్‌పై బీజేపీ వైఖరిని ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తక్షణమే హోంమంత్రి అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పదవికి రాజీనామా చేయాలని, లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అంబేద్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం అన్ని మండల కేంద్రాలలో నిరసన తెలుపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాలలో పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

హోంమంత్రి పదవి నుంచి తొలగించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



జోగులాంబ గద్వాల :

అమిత్‌షాను కేంద్ర హోంశాఖ మంత్రి పదవి నుంచి తొలగించి బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని జోగులాబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య డిమాండ్ చేశారు. అయిజ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలు దేశంలో మనువాదం పెంచే విధంగా ఉన్నాయని అన్నారు. గాంధీ, నెహ్రూతర్వాత ఇప్పుడు బీజేపీ పార్టీ అంబేద్కర్‌ను అవమానపరచడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలు అంబేద్కర్ పేరును రాజకీయ లబ్ధి కోసమే ప్రస్తావిస్తున్నారు తప్పా ఆయన మీద ప్రేమతో గానీ, ఆయన ఆలో చన విధానాన్ని కొనసాగించాలని ఏమాత్రం లేదన్నారు.ప్రతి భారతీ యుడు ఆరాధించే వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. వెంటనే అమితాషాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ ఆలయ మాజీ ధర్మకర్త రమేష్ బాబు, బీఆర్ఎస్వీ టౌన్ మాజీఅధ్యక్షుడువీరేష్, మాధవ్,ఉపాధ్యక్షుడుమైబు, రంగన్న గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్



పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ని అవమానించినట్లుగా అమిత్ షా మాట్లాడడం బాధాకారం అని యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పి వినోద్ కుమార్ అన్నారు. ఇది అంబేద్కర్‌ని మాత్రమే అవమానించినట్లు కా దని యావత్ భారతదేశం, ప్రపంచంలోని అంబేద్కర్ వాదులను, అభిమా నులను అవమా నించి నట్లేనని అన్నారు. భారతదేశంలో గౌరవ పదమైన హోం మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. అంబే ద్కర్ కల్పించిన రిజర్వేషన్లతోనే పార్లమెంట్‌లో ఉన్నతమైన పదవిలో ఉన్నారన్న సంగతి మరచిపోయారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగాలు, రాజకీయంగా లబ్ధి పొందిన వారు అంబే ద్కర్‌ని ఆరాధిస్తారు..దేవుడిగా కొలుస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ కలిగిన భారతదేశంలో ప్రతి పౌరుడు తనకు ఇష్టమైన దానిని(నచ్చిన వ్యక్తి కావొచ్చు, దైవం కావొచ్చు.)ఆరాధించే, పూజించే స్వేచ్ఛ ఉంద న్నారు. అలాంటి స్వేచ్ఛ హరించే, అవమానించే హక్కు ఎవ్వరికి లేదని, ఇది రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన హక్కు అన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని అంబేద్కర్ వాదులకు, అభిమానులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పాఠశాలను తనిఖీ చేసిన గద్వాల న్యాయమూర్తి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల పట్టణంలోని బురద పేటలోనీ పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భజన పథకం పట్టికను మెనూ ప్రకారం.. విద్యార్థులకు అందిస్తున్నారని లేదా అని అడిగి తెలుసు కున్నారు. మూత్రశాల గదులను పరిశీలించారు. ప్ర మాద కారకంగా ఆవరణంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు బురద పేట కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులకు సూచనలు చేస్తామని, సమస్యలను రాత పూర్వకంగా జిల్లా న్యాయ సేవాధికారసంస్థకు అందజేయాలని సూచించారు.

ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి ,వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ డీఎంహెచ్ఓకి సమ్మె నోటీస్ అందించి, కలెక్టర్ ఆవరణలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్ర కమిటీ నేటినుంచి నిరవధిక ఆందోళనలకు పిలుపునిచ్చిందని, అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని డీఎంహెచ్ఓకి నిరవధిక సమ్మె నోటీసును అందజేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శాఖలో గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గతంలో దశల వారీగా అనేక ఆందోళనలు, పోరాటాలు , నిరవధిక సమ్మెలు చేసిన సందర్భంగా ప్రభుత్వం పోరాటాలకు తలొగ్గి త్రిసభ్య కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ కనీసం చర్చలు కూడా జరపకుండా మళ్లీ కొత్తగా ఏఎన్ఎంల నియామక నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదని అన్నారు. వెంటనే రాత పరీక్షను నిలిపివేసి యూనియన్ లతో చర్చలు జరిపి ఏఎన్ఎంలకు రాత పరీక్ష కుండా లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుంచి ఏఎన్ఎంలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం వారి సేవలను గుర్తించకుండా కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం ఏఎన్ఎంలలో చాలామంది 45 నుంచి 55 సంవత్సరాల వయసు ఉన్న వారు ఉన్నారని, ఇప్పుడు పోటీ పరీక్షలకు వారు ఏ విధంగా సన్నద్ధమవుతారని ప్రశ్నించారు. ఇప్పటికే అదనపు పని భారాలతో ఏఎన్ఎంలు పనిచేస్తున్నారని, వారిని నియమించిన ప్రదేశాలకు రవాణా సౌకర్యం లేకు న్నా ప్రజలకు సేవలందిస్తున్నారని, కనీసం వారి సేవలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు, ప్రస్తుత నోటిఫికేషన్‌లో సర్వీస్ వెయిటేజీకి 50 మార్కులు ఇవ్వాలని , వయో పరిమితిని ఎత్తివేసి సమాన పనికి సమాన వేతనాన్ని అందజేయాలని ,ఎక్స్ గ్రేషియా, ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించిజనాభా ప్రాతిపాదికన సబ్ సెంటర్లను పెంచి, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించే వరకు నిరవధికసమ్మెకు సిద్ధం అని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, ఏఎన్ఎంలు నాగమ్మ , భారతి, శ్యామల, అరుణ,పుష్ప, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.



దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - అలంపూర్



అలంపూర్ పట్టణంలోని సంత మార్కెట్ కాలనీ దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు, దేవదాసు, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పోగు ప్రేమదాసు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం), ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో సంత మార్కెట్ కాలనీ దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు ముందు సొంత మార్కెట్ కాలనీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మంజులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 అక్టోబర్ 2న వచ్చిన వరదలకు అలంపూర్ పట్టణంలో ఉన్న ప్రజలతో పాటు సంత మార్కెట్ కాలనీ దళిత వాడ కూడా ముంపునకు గురైందని, నేటికీ 15 సంవత్సరాలు గడుస్తున్న దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించకపోవడం దళితుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.పట్టణ నడిబొడ్డున తహసీల్దార్ కార్యాలయం దగ్గర్లో ఉన్న దళితవాడ ముంపునకు గురై 150 దళిత కుటుంబాలు దుర్భరమైన జీవితం గడుపుతున్న అధికారులు, పాలకులు స్పందించి ఇండ్ల స్థలాలు చూపించకపోవడం దారుణమని అన్నారు. ముంపునకు గురైన ప్రజలందరికీ ఇండ్ల పట్టాలు ఇచ్చి, దళితులకే పట్టాలు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. కలెక్టర్ , అలంపూర్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట గతంలో ధర్నాలు చేసిన ఇండ్ల స్థలాలు కేటాయించడం లేదని విమర్శించారు. వరద బాధితుల కోసం కొనుగోలు చేసిన 43 ఎకరాలలో సంత మార్కెట్ దళితులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఖాళీ స్థలాలు గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు లేక ఇందిరమ్మ పథకం క్రింద లబ్ధి పొందడంలో దళితులు అనర్హులు అయ్యే అవకాశం ఉందని అన్నారు. జనవరి 5 లోపు ఇండ్ల స్థలాలు కేటాయించాక పోతే తహసీల్దార్ కార్యాలయం ముందు నిర వధిక నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు నరసింహ, అయ్యప్ప, మౌలాలి, గంగన్న, సంత మార్కెట్ కాలనీవాసులు అబ్రహం, ఏసేపు, సత్యం, రాజు, మద్దిలేటి, శేషమ్మ, నయోమి, పకీరమ్మ, రుతమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై, భారత రాజ్యాంగంపై అభ్యంతకర వ్యాఖ్యలకు నిరసనగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కరేప్ప డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై బీజేపీ వైఖరి చట్టసభల సాక్షిగా మరొకసారి బహిర్గతమైనదని అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పేరుని నిరంతరం స్మరించడం ఫ్యాషన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమ జాతుల హక్కుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్ని త్యాగం చేసిన అంబేద్కర్ పేరున స్మరిస్తే పాలకులకు ఎందుకంత ఇబ్బంది అవుతుందో అర్థం కావడం లేదన్నారు. దేశంలో అణగారిన కులాలకు తమ హక్కులకు రాజ్యాంగ బద్ధత కల్పించి వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా విద్యా, ఉద్యోగ , ఉపాధ్యాయ అవకాశాల్లో సమాన అవకాశాల కోసం పోరాడిన అంబేద్కర్ ఆయన రచించిన రాజ్యాంగాన్ని నిరంతరం మార్చే కుట్ర జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆ స్థానంలో మను ధర్మాన్ని తీసుకురావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ అందులో భాగంగానే రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలను పార్లమెంటు లోపల, బయట పలుకుతుందన్నారు. చట్టబద్ధమైన రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉండి అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్న కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . పాలకులు కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి మతోన్మాద విధానాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు పార్టీలకు అతీ తంగా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. హోంమంత్రి అమిత్‌షా తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని భారతజాతికి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మారేన్న , జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, హుజురప్ప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



గద్వాలలో..



మల్దకల్‌లో..

కేంద్రహోంమంత్రిని భర్తరఫ్ చేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ - మల్దకల్

కేంద్ర హోంమంత్రి అమిత్ షాని వెంటనే భర్తరఫ్ చేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్ డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసినఅనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. చాయ్ అమ్మే వ్యక్తిని కూడా ప్రధానమంత్రిగా చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌దేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశంలోని బహుజన కులాలకు అంబేద్కరే అసలైన దేవుడన్నారు. అంబేద్కర్‌ని అవమాన పర్చ డం అంటే దేశంలోని నూట నలభై కోట్ల మంది ప్రజ లను అవమాన పరచడమేనన్నారు. బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర పన్ను తున్నదని అది పార్ల మెంటు సాక్షిగా బయట పడిందన్నారు. అంబేద్కర్ భిక్షతో అమిత్ షా హోం మంత్రి అయ్యాడన్న విషయం అమిత్ షా గుర్తు పెట్టుకోవాలని సూచి ంచారు. వెంటనే దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తప్పుకోవాలన్నారు. అంతకు ము ందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల్ ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చాయ్ అమ్మే వ్యక్తిని.. పీఎంగా చేసిన ఘనత అంబేద్కర్‌దే..

- జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు

నవతెలంగాణ - ఇటిక్యాల

చాయ్ అమ్మే వ్యక్తిని.. ప్రధానమంత్రిని చేసిన ఘనత అంబేద్కర్‌దేనని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్య లను ఖండిస్తూ గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహనీయుల చిత్ర పటలను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. దేశంలోని బహుజన కులాలకు అంబేద్కరే అసలైన దేవుడన్నారు. అంబేద్కర్‌ని అవమాన పర్చడం అంటే దేశంలోని నూట నలభై కోట్ల మంది ప్రజలను అవమానపరచడమే అన్నారు. బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర పన్నుతున్నదని అది పార్లమెంటు సాక్షిగా బయటపడిందన్నారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తప్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అలం పూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు, స్వామిదాసు, తిమోతి, యిర్మీయా, రమేష్, ఏసన్న, గోపి, దావీద్, దైవన్న, మోహన్‌లు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..



ఇటిక్యాలలో..

అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి..

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు

నవ తెలంగాణ - అలంపూర్

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. గురువారం అలంపూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు మాట్లాడుతూ రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై చేసిన అవమానకరమైన వ్యాఖ్య లను ఖండించారు. భారత లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పై చూపిన గౌరవాన్ని అప హస్యం చేయడానికి అమిత్ షా ప్రయత్నించారని, అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ నుండి అమిత్ షా ను తొలగించాలని అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరా టాన్ని కొనసాగిస్తున్న లక్షలాదిమంది అణ గారిన వర్గాల మనోభావాలు దెబ్బ తినేలా మాట్లా డారని, రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతి రేకంగా ప్రజలు సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని, ఇది మరోసారి రుజువు అయిందని, ఎన్నికల సమ యంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే ఆసనం భారతదేశంలో సామాజిక న్యా యం, సమానత్వం కోసం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన విద్వేషాన్ని వెల్లడిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు అయ్యప్ప, కార్యదర్శి మౌలాలి, రైతు సంఘం నాయకుడు నరసింహ, గంగన్న, జయన్న, చిన్న రాయుడు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ ఆక్ట్‌పై అవగాహన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా ఆర్ టీ ఐ ఆక్ట్‌పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించటం జరిగిందని మహబూబ్ నగర్ జిల్లా ప్రాంతీయ శిక్షణ మేనేజర్ డా ఎస్. హనుమంతు తెలిపారు. గురువారం ఐ డీ ఓ సీ లో కలెక్టర్ అనుమతితో అంగన్వాడీ టీచర్లకు ఆర్ టీ ఐ ఆక్ట్ పై అవ గాహన సదస్సును నిర్వహించడం జరిగిందనీ అన్నారు. దరఖాస్తుదారుడు ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన వివరాలు ,విధులు, పనిచేసే ఉద్యోగులు, అధికారులు, పర్యవేక్షణ వంటి సమాచారంను తెలుసుకోవచ్చునీ అన్నారు. సమాచారాన్ని పొందాలనుకునే అభ్యర్థి సంబంధిత కార్యాలయముకు దరఖాస్తు రుసుము చెల్లించి కావాల్సిన సమాచారం తీసుకోవచ్చు, కోరిన సమా చారం పంపించడానికి వీలుగా దరఖాస్తు దారుడు చిరునామాను రాసి అందిం చాలని, దరఖాస్తు రుసుముని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం అకౌంట్ అధి కారి పేరిట చెల్లించాలన్నారు. సంబంధిత కార్యాలయం అధికారి దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని 30 రోజులలో పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం నుంచి సమాచారం పొందు టకు తగిన సూచనలని ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ శ్రీధర్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ - గట్టు

క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించు ఓపెన్ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో మెతాడిస్ట్ చర్చి గ్రౌండ్ లో తేదీ 25 26 27 తేదీలలో ఓపెన్ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. విజేతలైన వారికి మొదటి బహుమతి బుడకల తిమ్మప్ప రూ. 20016లు, రెండవ బహుమతి తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్మల ప్రవీణ్ రాజు రూ. 10000లు , మూడవ బహుమతి వై హనుమంతు రూ.5016లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన వారు ఎంట్రీ ఫీజు రూ. 300లు చెల్లించాలని, మేనేజ్మెంట్‌కి ఆసక్తి గలవారు తేదీ 25 డిసెంబరు 2024 లోపే పేర్లు నమోదు చేసుకొని డిప్పులో పాల్గొనాలని సూచించారు . మిగితా వివరాల కోసం సెల్. నెంబర్లు 630 4363796. 891908811. 9391334027లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు డ్రై ఫ్రూట్ పంపిణీ

నవతెలంగాణ - గట్టు



మండలంలోని బల్గేర గ్రామంలోని భవిష్య భారత్ ఎల్ టీ ఐ మినిస్ట్రీ సంస్థ సహకారంతో గురువారం ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డ్రై ఫ్రూట్, స్వీట్‌లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినవతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సహకారం చేస్తున్న వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్గేర ప్రతాప్, ఉపాధ్యాయులు నరసింహులు ఎం వీ ఎఫ్ ఫౌండేషన్ వాలంటీర్ బాసు నర్సన్న , విద్యా వాలంటరీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జీ.పీ సిబ్బంది అరెస్టుకు ఖండన

నవతెలంగాణ - ధరూర్

గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకత్వంలో 17 డిసెంబర్ 2024న చలో ఇందిరాపార్క్ ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం పరిమిషన్ ఇచ్చి అర్ధరాత్రి రద్దు చేయడం ప్రభుత్వ నిర్బంధం పోలీస్ అరెస్టులను ఎదిరించి చలో హైదరాబాదు ఇంద్ర పార్క్ కార్యక్రమానికి తరలిన గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్టు చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది అరెస్టులను నిరసిస్తూ డిసెంబరు 18 ,19 తేదీలలో మండల కేంద్రాల్లో నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ ధరూర్ మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం చౌరస్తాలో నిరసన నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎం కృష్ణ పాల్గొని మాట్లాడారు. వేతనాల పెంపు బకాయిల వేతనాలు, పర్మినెంట్ కోసం, గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని, 51జీవోను రద్దు చేయాలని, కనీసం పనిముట్లు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులకు రూ.30,000 ఇవ్వాలని , పని భద్రత కల్పించాలని, ప్రతి కార్మికుని ప్రభుత్వ ఉద్యోగ గుర్తించాలని, ప్రతి నెల జీతం 5 తారీకు రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధి ద్వారానే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రాములు, సహాయ కార్యదర్శి రంగన్న , నాయకులు సవరన్న , హనుమంతు , ఎలీషా , శీను, బతుకమ్మ , రంగన్న , మహేష్ , మహేశ్వరి , రంగమ్మ , లాలు , ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

